# Andhra Jyothi

## నవంబరు 11,13న గ్రూప్-2 పరీక్ష

హైదరాబాద్, సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): గ్రూప్-2 రాతపరీక్షను ఒక రోజు ముందుగానే నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. గ్రూప్-2 నోటిఫికేషన్ సందర్భంగా టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన షెడ్యూల్‌లో నవంబరు 12, 13 తేదీల్లో రాత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపింది. అయితే నవంబరు 12న ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్(ఐఎఫ్ఎస్) పరీక్ష ఉంది. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు నవంబరు 12 నాటి గ్రూప్-2 పేపర్-1(జనరల్ స్టడీస్&జనరల్ ఎబిలిటీస్), పేపర్-2(హిస్టరీ, పాలిటీ&సొసైటీ)లను 11వ తేదీనే నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపింది. పేపర్ 3 (ఎకానమీ&డెవలప్‌మెంట్), పేపర్-4 (తెలంగాణ మూమెంట్&స్టేట్ ఫార్మేషన్ )లు నవంబరు 13న నిర్వహించనున్నట్లు పేర్కొన్నది.